# నా పట్టుచీరా కన్నతల్లీ

బొట్టు తరువాత ఆడదానీ ముఖానికి అందం కలిగించేది చిరునవ్వే.

ఇద్దరు మొగాళ్ళ కంటె ఇద్దరు ఆడవాళ్ళు ఎక్కువ నవ్వుతారని నేను ఛాలెంజి చేసి చెప్తాను.

ఎవరి మోహం జిడ్డోడుతున్నా నేన్యూళ్ళేను

మనుష్యులను చూడగానే అంతస్తులవారీగా తగిలించుకునే ఆఫీసర్ల పెళ్ళాల మేలురకం చిరునవ్వులంటే నాకు వొళ్ళుమంట.

చిత్రకారుడు బొమ్మల ముఖాలమీద గీసే విషాదరేఖలు నాకు గిట్టవు.

యౌవ్వనాన్ని సంపదను.సమృద్ధిని పొంగుని ఉల్లాసాన్ని. ఉద్రేకాన్ని సూచించే గీతలంటే నాకు చాలా యిష్టం!

ఎవరైనా నవ్వితే ఆ నవ్వు గోడకు వాల్ పోస్టర్ అంటించినట్లుండకూడదు.

నుదుటి బొట్టులా. ముక్కుపుడకలా. సిగలో పువ్వులా ముఖానికి నవ్వు పవిటకు జలతారంచు లాటిది.

గుండెల రెపరెపలు. గాజుల గల గలలు. నవ్వుల కలకలలు ఎంతో బావుంటాయి. చీరల గరగరలు. జాకెట్ల మెత్తదనం. పొట్టమీద మడత నడుం దగ్గర ఒంపు. వెన్నుమీద బాణంలా వంకర. పాదాల మీద జీరాడే కుచ్చెళ్ళు. పసుపు రాసుకున్న కాళ్ళ అందం. మెళ్ళో గంధపు సువాసనలు తల్లో పూవుల ఘుమ ఘుమలు మెళ్ళో నల్లపూసలు. గుండెల దగ్గర వొత్తుకునే తాళిబొట్టూ. కంటికి కాటుక. పెదవులపై తాంబూల పరాగం. అబ్బ!

వూరికే అన్నాడా "ఇయంగేహే లక్ష్మి" అని శ్రీరామ చంద్రుడు.

సహింపరానిది, ఈమెతోటి ఎడబాటొక్కటేనట

మా వారుకూడా కంగారుగా "నా వైఫ్. నా వైఫ్" అని రిఫర్ చేస్తూంటారు నన్ను.

మా ఊరొచ్చినపుడు అల్లా పిలవకండి ప్లీజ్ అంటూంటాను. మా వాళ్ళు తాటాకులు కడ్తారు సార్.

ప్రేమకు పరాకష్ఠ కొంగు పట్టుకు లాగడమే౯ కాదన్న

*　　*　　*

నూరు ఇడ్లీలైనా ఒక పెసరట్టుతో సమానం కాదు. పది పెసట్లయినా ఒక ప్రేమ కథ పాటిచెయ్యవు. ఎన్ని ప్రేమ కథలయినా ఒక ముద్దుకు సాటిరావు. ఎన్ని ప్రేమ ముద్దులయినా ఒక కౌగిలింతకు చెల్లవు కోటి కౌగిలింతలయినా సంతోషంగా గడిపిన రాత్రికి సమం కావు.

మీట నొక్కితే చంద్రుడు వెలగడు.

వెలక్కపోయినా వెన్నెల కరువైతే మెర్కురీ బల్బుతో సరి పెట్టుకోవచ్చు.

మెర్కురీ బల్బుకు కూడా నోచుకోనివారు ఏ కిరసనాయిలు బుడ్డి దీపమో, కోడిగుడ్డు దీపమో హరికేన్ లాంతరో, కొవ్వొత్తో ప్రమిదలో నూని పోసిన దీపమో దేన్తోటో సరి పెట్టుకోవాలి.

చీకట్లో చిందులు తొక్కితే ఏం లాభం?

ఎవరూ చీకట్లో బతకకూడదు.

అందరిళ్ళలోకి అంతో యింతో కాంతి-గుడ్డి వెన్నెలైనా ప్రసరించాలి.

లేనిదావకంటె గుడ్డిదావ మేలుగా —

బావ గుడ్డివాడైతే చలాకీ మరదలు పిల్లకి బ్లెష్సింగిన్ డిజ్‌గ్రేస్। కళ్ళలో కారం కొట్టమని కాదు, కొట్టొచ్చు।

మా బావ కళ్ళజోడు పెట్టుకుంటారు కాని ఆయన అద్దాలు సోడా కాయ అడుగులం తేసిలేవు.

* * *

మా ఊళ్లో పక్క వీధిలో మా నాన్నకు ఎగస్పార్టీ వెంకమాంబ మొగుడు, సోడాబుడ్డిఅద్దాలు పెట్టుకుని పెళ్ళాన్ని వెతుక్కుంటూ "వెంకూ వెంకూ" అంటూ అరుగుమీద కూర్చున్నఆడవాళ్ళ మీద మీదకు వస్తాడు. వాడు కాకుండా మరో నలకూబరుడెవడైనా తిమ తమ నిజభార్యలను పోల్చుకుందుకు అలా మీద మీదకి వస్తే గొప్ప తమాషా గావుండును. పైకి వచ్చినాడమ్మా. పొయ్యేకాలం అని మెటికలు విరుస్తారు కాని అలా పరాయి మగాడు మీదిమీదికి తరుముకు రావడం వాళ్ళ కిష్టమే। సోడాబుడ్డి కళ్ళద్దాలవాడు కాకుండా ఆకర్ణాంత విశాలనయను డెవడైనాఅట్లావస్తాడా అని ఎక్స్‌పెక్టు చేస్తున్నట్లుంటాయి ఆ అరుగులమీది ఆడవాళ్ళ మొహాలు. ఆ సంభ్రమంలో చీరలమీంచి ఎరుపు రంగు వాళ్ళమొహాల్లోకి ప్రాకడం కొట్టొచ్చినట్లు ఆపడొచ్చు. ఒక్క మాటు పెల్లుబుకినట్లు ఆడవాళ్ళ నవ్వులు హేళన రంగరించిపోసిన రింగు రింగు చుట్టుకుపోయిన నవ్వుల బొంగరాలు మాఊరి అరుగుల మీది ఆడవాళ్లు. బల్లిలా అంటిపెట్టుకుని నల్లేరు కాడలా నక్కినక్కి ఆ సోడాబుడ్డి కళ్ళజోడు గాడి వెనకాల వెళ్ళే వెంకమాంబ మీదికి తమనవ్వుల్ని గైడెడ్ మిసలీల్లా పంపుతూంటారు అరుగులమీది ఆడాళ్ళు. పట్టణాల్లో యిప్పుడు ఆడాళ్ళున్నా అరుగులు లేవు. అరుగు లుంటే మంచాలు అక్కర్లేదు.

"ఏంవే నీ మొగుడేడే...." అని మా ఊళ్ళో వయసుమళ్ళి సరదాలు తీరని ముసలమ్మలంతా టాంటింగుగా అడుగుతారు.

వయసులో మాంచి కాకమీదున్న కుర్రాళ్ళని టాంట్ చేసి ఏడి పించడం ముసలమ్మలకు సరదా. పిల్లను తీసుకుపోతామంటారు. ఆషాఢమాసం అంటారు. శూన్యమాసం అంటారు. ఇంకా దిబ్బా దిరుగుండం బోర్డు సవాలక్ష అడ్డంకులు చెప్పి చేతిలోవి లడ్డుందను తన్నుకుపోతారు. అబ్బాయిని అమ్మాయిని విడగొట్టడానికి ఎన్ని రకాలైన రూల్సున్నాయో అవన్నీ లాంఛనంగా వాళ్ళమీద ప్రయోగించి తట్టుకుంటారో లేదో చూస్తారు.

పెళ్ళయినవాళ్ళనే ఎన్నో యిబ్బందుల పాల్జేస్తున్న మన దేశంలో ప్రేమించుకున్న వాళ్ళని మంచినీళ్ళు కూడా తాగనివ్వరు.

చేతిలో మిఠాయి చేతిలోనే వుంటుంది. దానిని తిననివ్వరు. దొంగ రాస్కెల్సు మన వాళ్ళంతా—

* * *

మొగుడేవిటి? మొగుడూ మొద్దులూను.

ఈ పల్లెటూరి లేడీస్‌కి మేనర్స్ బొత్తిగా తెలియవు. ఎవత్తె ఊళ్ళో కాలుపెడితే దాని హూర్ హజ్‌బెండ్ గురించి అన్‌నెససరీ ప్రశ్న లడుగుతారు "మా ఇంటి మగవారిని గురించి నాకే చాలా సంగతులు తెలియవే మామ్మా" అని చెప్పేసి నేను గబగబా అరుగుమించి నడవలోకి పారిపోతూంటాను.

"తిక్కలంజ—" అనేస్తారు పైకి రపీమని.

"నా మనవడేడే-" అని ఒకామె అడుగుతుంది.

అప్పుడు నేను మా వారికేసి చూస్తాను. ఆయన మనవడంటే మరొక రెవరో వున్నారనుకొని గాబరాగా యిటూ అటు చూస్తూంటారు.

"సడె బాగుంది. మనవడంటే మీరేనండి." అని చెబితే తేరుకుని ముఖానికి పట్నం నుంచి తెచ్చిన చిరునవ్వు వొకటి తగిలించుకుంటారు.

గుడ్ మార్నింగ్ బామ్మా! అంటే- "ఏవిటా పొగరుమోతు మాటలు - దగ్గిరసా రా వీపు బద్దలుకొడతానే లంజకానా" అని అమృతం కురిపించే చూపులతో ముద్దులాడే ముసలమ్మల మధ్య నా కెలాగో ప్రొద్దు పోతుంది. కాని మావారు మాత్రం నాగరికతని ఆపేక్షతో సమన్వయించుకోలేక అప్పుడప్పుడు ఇన్సల్టని చిందులు త్రొక్కుతూంటారు.

"మనవడంటె అభిమాన పడేవాళ్ళుండాలిగాని ఇన్సల్టేవిట్రా కుర్రాడా అని ఎవరో అంటే తెల్లబోయి నా కేసి చూశారు. తిట్టు ప్రేమకి పర్యాయపదం.

ఛేక్ కెర్! పల్లెటూళ్ళలో ప్రేమలుండవను కోకండి" అని వార్నింగు ఇచ్చాను.

మీట నొక్కితే చంద్రుడు వెలగడు. నిజమే!

చెలి కౌగిట్లో వొక చంద్రుడు

కన్నులలో నొక చంద్రుడు

టౌన్లో వెన్నెల మాకు కరువైపోయాక మేము మెర్క్యురి బల్బులిన్నా వాడి తృప్తిపడుతున్నాం

గాలి బిగించేస్తే ఫ్యాను గాలీ....ఇంతకీ చెప్పొచ్చేదేవిటంటే-

పట్టు చీర కట్టుకుని పేరంటాని కెళ్ళొచ్చా.

శెనగలమూట రేడియో మీద పెట్టి తాంబూలము పోకచెక్క టీపాయ్‌మీద పెట్టి ఆ హడావిడిల్లో విడిచిన చీరను పెట్టెమీద కుప్పలా పడేశా.

ఆ మెర్క్యురీ బల్బు కాంతిలో మా వారి కళ్ళకు రాసిపోసిన రత్నాల కుప్పలా పేరంటానికి కట్టు కెళ్ళిన బనారస్. పవిటంచు పెద్ద జరీ పువ్వుల పట్టుచీర కనిపించిందట.

నిజమే అత్తరు సువాసనలతో ఘుమ ఘుమ లాడిపోతున్న ఆ పట్టుచీరను మృదువుగా ముట్టుకుని చూశారు.

మళ్ళీ కట్టుకోమంటూ రనుకున్నాను.

ఆయన కళ్ళతో ఆ చీరను కావిలించుకున్నారు.

నాకు చెప్పరాని సంతోషం కలిగింది.

నేను పరవశించిపోయాను.

ఒకవేళ రేపు నేను చచ్చిపోతే ఒక్క క్షణం ఈ పట్టుచీరకేసి చూస్తే నేను వారికి పూర్తిగా జ్ఞాపకానికి వస్తాను?

అప్పుడా చీరను మహోత్కంఠతలో వారు కావిలించుగుంటారు.

లక్ష ఫొటోలు కూడా ఆ పట్టుచీరకు సాటిరావు.

అయ్యో! నా పట్టుచీరా - కన్నతల్లీ!